క్లుప్తంగా

ఘనంగా తీజ్ వేడుకలు



మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం గ్రామంలోని తండాలో గురువారం లంబాడీలు తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. వారి కులదేవతలకు ప్రత్యేక పూజలు చేసి సాంప్రదాయ దుస్తులతో మహిళలు దాండియా ఆడారు. తండాలో మ హిళలు, పురుషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ లేకుండా బండి నడిపితే చర్యలు



గణపురం: వాహనదారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై మచ్చ సాంబమూర్తి హెచ్చరించారు. గురువారం నంబర్ ప్లేట్ లేని పలు వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి కారణాల చేతనైన వాహనాలకు ముందు, వెనుక భాగాంలో నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుడుంబా స్వాధీనం

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామాల్లో గురువారం పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి పంగిడిపల్లిలో 5లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పంగిడిపల్లి గ్రామానికి చెందిన గందం బాలకొమురు అనే వ్యక్తి అక్రమంగా గుడుంబాను విక్రయిస్తుండగా గుడుంబాను స్వాధీనం చేసుకుని, అతడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో పాల్గొన్న వారిలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సంపత్, ఉమెన్ కానిస్టేబుల్ రంజిత ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కాటారం: మండల కేంద్రానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, బీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జోడు సత్యం, నాయిని సమ్మయ్య, జోడు మధూకర్, నాగరాజు, సుమన్, రాజబాబు, సతీష్, శేఖర్, రాహుల్, హరీష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు పంతకాని సద్వలి, కొండగొర్ల వెంకటస్వామి, ముక్తి తిరుపతి, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా




మొగుళ్లపల్లి: మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, స్థానిక ఎంపీటీసీ దండ వెంకటేశ్వరరెడ్డితోపాటు గ్రామ ఉప సర్పంచ్ మాదం రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కె.సునీల్‌రెడ్డి గురువారం రాజీనామా చేశారు. ఈ మేరకు లేఖను ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఎంపీటీసీ పదివికి కూడా రాజీనామా చేసినట్లు తెలిపారు. గ్రామంలో తన గౌరవాన్ని దెబ్బతీసేలా బీఆర్‌ఎస్ నాయకులు ప్రవర్తిస్తున్నారని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి..

టేకుమట్ల: మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మామిడి తిరుపతి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చే సినట్లు గురువారం ప్రకటించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు తెలిపారు. పా ర్టీలో సముచిత స్థానాన్ని కల్పించకపోవడంతో రాజీనామా చేసినట్లు తెలిపారు. త్వరలో తన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ



వాజేడు: మండలంలో పోలీసులు గురువారం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. పేరూరు ఎస్సై రమేష్ కృష్ణాపురం గ్రామ సరిహద్దులో జాతీయ రహదారిపై తనిఖీ చేయగా, వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు జగన్నాథపురం జంక్షన్ వద్ద తనిఖీ చేశారు.

కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పాలి

కాటారం: రైతుబంధు నిలిపివేయాలని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు లేఖ రాసి రాక్షస ఆనందం పొందుతున్న కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పేదల కుటుంబంలో వెలుగులు నింపడం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందకుండా కాంగ్రెస్ అడ్డుపడుతుందని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సద్వలి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, పుట్ట మధు అభిమానులు పాల్గొన్నారు.



టేకుమట్ల: సమావేశంలో నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల హనుమాన్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను గురువారం బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతుబంధు నిధులు విడుదల చేయకుండా ఆపాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసి ఈసీ ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు కోట రవి, తాజోద్దీన్, వాల యాదగిరిరావు, మండల కోప్షన్ సభ్యుడు అయ్యూబ్‌ఖాన్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సదానందం, గ్రామ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్‌రావు పాల్గొన్నారు.



మల్హర్: తాడిచర్లలో దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



గణపురంలో..

గణపురంలో..

గణపురం: రైతుబంధు, రైతు రుణమాఫీ నగదు బదిలీని నిలిపివేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలసాని లక్ష్మీనరషింహరావు పార్టీ ,మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, నాయకులు బైరగోని కుమారస్వామి, రవీందర్ రెడ్డి, బోయిని సాంబయ్య, గుర్రం తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్ నాయకుల కుట్రలను తిప్పికొట్టాలని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దళితబంధు, రైతుబంధు పథకాలను ఎన్నికల సమయంలో నిలిపి వేయాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల అధికారిని కోరడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గండ్ర భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజీపై విచారణ చేపట్టాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి వద్ద నిర్మించిన మేడిగడ్డ(లక్ష్మి)బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో ఉన్నత న్యాయస్థానం ద్వారా విచారణ చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. గురువారం పిల్లర్లు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించడానికి వస్తున్న నారాయణ బృందాన్ని పోలీసులు అంబట్‌పల్లి వద్ద అడ్డుకున్నారు. కొంతసేపు వాగ్వాదం జరిగిన అనంతరం పోలీసులు నారాయణతో పాటు కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డితో కూడిన 8 మంది బృందాన్ని తమ వాహనాల్లో తీసుకెళ్లి బ్యారేజీ కుంగిన ప్రాంతాన్ని చూపెట్టారు. ఈ సందర్భంగా నారాయణ విలేకరులతో మాట్లాడుతూ మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ పిల్లర్లు కుంగాయని, దీనికి సీఎం కేసీఆర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. రూ. లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మయమైందన్నారు. అనంతరం చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ త్వరగా నిర్మించిన ప్రాజెక్టు అంతే త్వరగా కూలిపోయిందని విమర్శించారు. దీని నిర్మాణం చేపట్టిన ఎల్‌అండ్‌టీ కంపెనీ కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్, పశ్యపద్మ, భుపాలపల్లి, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కార్యదర్శులు రాజ్‌కుమార్, లక్ష్మణ్, సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అంబట్‌పల్లి వద్ద పోలీసులు అడ్డుకోవడంతో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

పరామర్శ



పరామర్శిస్తున్న తిరుపతి

పలిమెల: మండలంలోని లెంకలగడ్డకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెన్నూరి శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి గురువారం పరామర్శించారు. పార్టీ నాయకులు తోట రమేష్, అగ్గు శ్రీనివాస్, రమేష్, ప్రశాంత్, సురేష్, నయీమ్ పాల్గొన్నారు.

టేకుమట్లలో..



పరామర్శిస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన మాచర్ల లక్ష్మీ గురువారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ పరామర్శించారు. మాజీ ఎంపీపీ సట్ల కొముురయ్య, మాజీ సర్పంచ్ వంగ కుమారస్వామి, నాయకులు కొమురయ్య, బొంకురి రాములు, చిలుక రవి, తదితరులు పాల్గొన్నారు.

ఓటేసి ఆదరిస్తే అభివృద్ధి చేస్తా..

మహాముత్తారం: వచ్చే ఎన్నికల్లో తనును బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఓటేసి ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తనకు నాలుగేళ్లు ఎమ్మెల్యే అవకాశం ఇస్తే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని తన తల్లి పుట్ట లింగమ్మ ట్రస్టు పేరిట అభివృద్ధి కార్యక్రమాలతోపాటు 200 జంటలకు పెళ్లిళ్లు చేశానన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలతోపాటు తాను సొంతగా మేనిఫెస్టో రూపకల్పన చేశానని దానిని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అమలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు, మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, మహాముత్తారం ఎంపీటీసీ సురేష్, ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య, మార్క రాము, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మహాముత్తారం: మాట్లాడుతున్న పుట్ట మధు

మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ మండల కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ పట్టు మధు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో పాటు తన సొంత మేనిఫెస్టోను నియోజవర్గంలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో సొంతగా రెండు హాస్టల్లు నిర్వహించి పేద విద్యార్థులందరికీ ఉన్నత చదువుతో పాటు ఉద్యోగాలు వచ్చేవరకు ఉంచితంగా వసతి ఏరాృటు చేస్తా అని అన్నారు. బొమ్మపూర్, అన్నారం, రాపెల్లికోట, గ్రామలకు చెందిన 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా ఆహ్వానించారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యల మమత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగాంపల్లి శ్రీనివాసరావు, పలిమెల మండల అధ్యక్షుడు తిరుపతి, సర్పంచ్ శ్రీపతిబాపు, తిరుపతిరెడ్డి, అన్కారి ప్రకాశ్, అలీమ్, రాకేష్, మహిళ నాయకులు గీతబాయి, కుంభంపద్మ ఉమ్మడి మండలల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు

చిట్యాల: మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన ఆకుల రాంబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడితో కలిసి చదువుకున్న పదవ తరగతి 2003–04 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు రూ.85 వేలు మృతుడి కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు దాసారపు నరేష్, తాటం నవీన్, గోపగాని మహేష్, మెలుగూరి కుమార్, నాగపూరి వెంకటేష్, జంగా శ్రీధర్, మహేష్, కుమార్, పేరుమాండ్ల రాజు, సాంబశివుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి

మహదేవపూర్: నేషనల్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున మంథని నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తున్నట్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించండి అని మాజీ మావోయిస్టు బుందరపు మల్లయ్య అలీయస్ చంద్రన్న అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కలత చెంది రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. తన పార్టీ గుర్తు సింహం అని ప్రజలు గమనించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పడి సుదర్శన్, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్, తుడుందెబ్బ భుపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మడే కుమార్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, సంతోష్,ముత్తయ్య,పోషయ్య,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రన్న

కోడి పందేల స్థావరంపై దాడి

వెంకటాపురం(కె): మండల పరిధి ముకునూరు పాలెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడి పందేల స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. కోడి పందేలు నిర్వహిస్తున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు కోడి పుంజలు, రెండు కోడి కత్తులు, రూ 4 వేలను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

ప్రజలు పోరాటం చేయాలి

భూపాలపల్లి రూరల్: ప్రజాస్వామ్య తెలంగాణ సాధన కోసం ప్రజలు పోరాటం చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల వేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్ణాటకపు సమ్మయ్య, రైతు వేదిక నాయకులు కామెర గట్టన్న, మారేపల్లి మల్లేశం మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ దొరల గడీల పాలన కింద నలిగిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. దోపిడీ పాలనను అంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీక కిరణ్, రత్నం కిరణ్, చల్లగురుగుల సంజీవ్, యుగేందర్, యాస నర్సయ్య, వావిలాల లక్ష్మణ్, అక్కల బాపు, లింగమల్ల సడవలిరావు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రచార కమిటీ కన్వీనర్‌గా రాజబాపు

మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన పక్కల రాజబాపును బీఆర్‌ఎస్ మహాముత్తారం మండల ప్రచార కమిటీ కన్వీనర్‌గా నియమించారు. నియామకపత్రాన్ని గురువారం పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు అందజేశారు. అదే విధంగా ప్రచార కమిటీ కోకన్వీనర్‌గా మండలంలోని స్థంబంపల్లి గ్రామానికి చెందిన మోత్కూరి చంద్రశేఖర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్, రైతు సమితి అధ్యక్షుడు మార్క రాము, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాదారపు స్వామి తదితరులు ఉన్నారు.



నియామక పత్రాన్ని అందిస్తున్న పుట్ట మధు

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

మల్హర్: రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి, మేనిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని తాడిచర్ల, కాపురం గ్రామానికి చెందిన 100 మందికి పైగా గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తాడిచర్ల సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పెద్దతాడిచర్ల డేంజర్ జోన్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఓపెన్ కాస్ట్‌లో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. యువత, యువకులకు స్వయం కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇంట్లు, యువ వికాసం, చేయూత వంటి పథకాలు అమలు చేస్తామని శ్రీధబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మండల యూత్ అధ్యక్షుడు గద్దం క్రాంతి, మహిళ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, రాజు, ఉదయ్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

కార్మికుల డిమాండ్లు మేనిఫెస్టోలో పెట్టాలి

భూపాలపల్లి అర్బన్: సింగరేణి కార్మికుల ఎజెండా అంశాలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు గురువారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు జిల్లా కేంద్రంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రైవేటీకరణ రద్దు చేయాలని, డిస్మిస్ కార్మికులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. మెడికల్ అన్‌ఫిట్ కుంకోణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం, 300 గజాల ఇంటి స్థలం కేటాయించాలన్నారు. కార్మికులు పలు హామీలు ఇవ్వాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, జయశంకర్, శ్రీధర్, సంపత్‌లు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మొగుళ్లపల్లి: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వాణి అన్నారు. గురువారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, డయోరియా వంటివి రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చలి కాలంలో వేడి వేడి ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అనంతరం 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరికి జ్వర పీడితులను గుర్తించి రక్త నమునాలను సేకరించారు. అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది సాయంతో డ్రై డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోలినేని రాజేశ్వరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, హెల్త్ అసిస్టెంట్ భిక్షపతి, ఎస్ఎం షాబిద, ఆశాలు భారతి, కృష్ణవేణి, శోభ, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో డాక్టర్ వాణి

పాఠశాలలో అల్పాహారం ప్రారంభం

చిట్యాల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రఘుపతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిబంధనల ప్రకారం విద్యార్థులకు రుచికరమైన, శుభ్రమైన, నాణ్యతతో కూడిన అల్పాహారం పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణచందర్ రావు, పాఠశాల చైర్మన్ గుర్రం అశోక్, ఉపాధ్యాయులు శ్రీరాం రఘుపతి, బొమ్మ రాజమౌళి, ఉస్మాన్, సరళాదేవి, నీలిమారెడ్డి, రామనారాయణ, బుర్ర సదయ్య, సుజాత, విజయలక్ష్మీ, కల్పన, శంకర్, బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.



అల్పాహారం వడ్డిస్తున్న వంట సిబ్బంది

ఉపాధిహామీ పనులు ప్రారంభించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి

పలిమెల: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో 25 మందికి తగ్గకుండా కూలీలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సునీత, ఈసీ శ్రీకాంత్, టీఏలు ప్రశాంత్, సదాశివుడు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, మదన్, సల్మాన్, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీరామ్, మల్లయ్య, సీఓ షారుఖ్‌ఖాన్ పాల్గొన్నారు.

నాయకుల ఇంటింటి ప్రచారం

మహాముత్తారం: మండలంలో వారం రోజుల నుంచి మండలంలోని నర్సింగాపూర్, ములుగుపల్లి, పోలారం, మహాముత్తారం, పోలంపల్లి, రేగులగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ఆరు గ్యారెంటీలపై ప్రచారం నిర్వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి శ్రీధర్‌బాబును గెలిపించాలని గురువారం రేగులగూడెంలో నాయకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి దేవేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పక్కల సడువలి, మండల ప్రచార కార్యదర్శి సకినాల రాజు, కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య, నడువలి, తూటి పుల్లారెడ్డి, రంగె రవీందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు